GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం- డిసెంబర్ 29-2023 పేజీలు : 4

డిఎండికే నేత, నటుడు విజయ్ కాంత్ కన్నుమూత

టీ మీడియా, డిసెంబర్ 28, చెన్నై:



డీఎండీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్ కాంత్ మృతి చెందారు. తమిళనాడు ఆరోగ్యశాఖ సెక్రటరీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విజయ్ కాంత్‌ను కుటుంబ సభ్యులు చెన్నైలోని మియాట్ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన గురువారం మృతి చెందినట్టు తమిళనాడు ఆరోగ్యశాఖ వెల్లడించింది. రెండు రోజుల క్రితం విజయ్ కాంత్ నిమోనియాతో ఆసుపత్రిలో చేరారు. విజయ్‌కాంత్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆయన పరిస్థితి విషమించడంతో నేడు తుదిశ్వాస విడిచారు. మియాట్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు చేరుకుంటున్నారు. సదరు ఆసుపత్రి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. విజయ్ కాంత్ 1952 ఆగస్ట్ 25న జన్మించారు. తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. 'ఇనిక్కుం ఇలామై'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. ఎక్కువగా ఆయన తన సినిమాల్లో పోలీస్ ఆఫీసర్‌గానే కనిపించారు. విజయకాంత్ నటించిన 100వ చిత్రం 'కెప్టెన్ ప్రభాకర్' విజయం సాధించిన తర్వాత నుంచి అందరూ ఆయన్ని కెప్టెన్‌గా పిలవడం ఆరంభించారు. విజయ్ కాంత్ నటించిన చిత్రాలు తెలుగులో కూడా డబ్ అయ్యాయి. దీంతో విజయ్ కాంత్‌కు తెలుగునాట కూడా అభిమానులు ఎక్కువగానే ఉన్నారు. ఆ తరువాత రాజకీయాల దిశగా తన ప్రస్థానం సాగించారు. విజయ్ కాంత్ అసలు పేరు నారాయణన్ 2005 సెప్టెంబర్ 14న డీఎండీకే పార్టీని విజయ్ కాంత్ స్థాపించారు. 2006లో తొలిసారిగా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2011లో ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

ఆరు గ్యారెంటీలు పక్కా

- తొమ్మిందేళ్లలో ఒక్క దరఖాస్తుకు దిక్కులేదు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

గతంలో కాంగ్రెస్ పంచిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుందని, తొమ్మిదేళ్లలో ఒక రేషన్ కార్డుకు దరఖాస్తు తీసుకోలేదని బీఆర్ఎస్ సర్కార్ పై డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలెవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని.. ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పారు.ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించామని చెప్పారు. ప్రజల దగ్గరకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే 'ప్రజాపాలన' అని తెలిపారు. కాంగ్రెస్ ది ప్రజల ప్రభుత్వం.. దొరల ప్రభుత్వం కానే కాదని స్పష్టం చేశారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. 'వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనది. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ప్రజలను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. మేం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నాం. పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదు. నేను పాదయాత్ర చేస్తున్న సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో ఉచిత బస్సు అమలు చేశామని వెల్లడించారు. రూ. 10 లక్షలకి రాజీవ్ ఆరోగ్యశ్రీ ని పెంచామని వివరించారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఇళ్లు లేనివాళ్లకు, పెన్షన్‌లేని వాళ్లకు, గృహజ్యోతి కింద రావాల్సిన విద్యుత్ అన్ని అమలులోకి వస్తాయని చెప్పారు. ఇది ప్రజల ప్రభుత్వం.. మాలాగే ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉంటే బాగుండు అని బీఆర్ఎస్ చూస్తుందన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క "పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదు. తొమ్మిదేళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మాది. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ఒప్పించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. మాది దొరల ప్రభుత్వం కాదు. ఒక వర్గం, ఒక వ్యక్తికి సంబంధించింది కాదు. మేం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నాం. మీ దగ్గరకే వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. ఈ రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేస్తాం" అని భట్టి వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ గౌతమ్, రాష్ట్ర ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, హనుమంతరావు, శ్రుతి ఓజా, రాచకొండ సీపీ సుధీర్ బాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ల పై దాడులు సరికాదు

- ఆర్టీసీ ఎండీ సజ్జనార్

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

కొత్తగూడెం బస్సు డ్రైవర్ పై ఆటో డ్రైవర్లు దాడి చేయడం, భద్రాచలంలో మహిళా కండక్టర్ ను ప్రయాణికులు దూషించడంపై తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టిఎస్ఆర్టీసికి సిబ్బంది వెన్నుముక. వారు అనునిత్యం నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రతి రోజు లక్షలాది ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారన్నారు. సిబ్బంది కఠిష వల్లే సంస్థ మనగలుగుతుంది. మహాలక్ష్మి స్కీమ్ అమలులోనూ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లైనా సిబ్బందిని కొందరు దూషించడం, దాడులు చేయడం సరికాదు. ఇలాంటి ఘటనలకు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించదన్నారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే మా అధికారులు ఈ ఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి.. విచారణ చేపట్టారని తెలిపారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ సిబ్బందికి సహకరించి.. క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇలాంటి ఘటనలు పునరావఅతం కాకుండా సహకరించాలని కోరుతున్నామన్నామన్నారు.

మనీలాండరింగ్ కేసు.. ప్రియాంకా గాంధీకి షాకిచ్చిన ఈడీ

టీ మీడియా, డిసెంబర్ 28, న్యూఢిల్లీ:

హర్యానాలో అయిదు ఎకరాల స్థలం కొనుగోలు, అమ్మకానికి సంబంధించిన కేసులో ఈడీ విచారణ చేస్తున్నది. అయితే ఆ కేసుకు చెందిన ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంకా గాంధీ పేరును ఈడీ చేర్చింది. ఆమె భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వద్రా పేరు కూడా ఆ ఛార్జిషీట్‌లో ఉంది. కానీ ఇద్దర్నీ మాత్రం నిందితులు జాబితాలో చేర్చలేదు. ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త సీసీ థంపి, బ్రిటీష్ ఎన్ఆర్ఐ సుమిత్ చద్దాలపై ఈడీ తన ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఆయుధ డీలర్ సంజయ్ భండారికి ఆ ఇద్దరూ హెల్ప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ హెచ్ఎల్ పహవాతో జరిగిన లావాదేవీల గురించి ప్రియాంకా గాంధీపై అనుమానాలు ఉన్నాయి. ఫరీదాబాద్‌లో ప్రియాంకా గాంధీ పేరుతో 2006లో ఓ ఇంటిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆ ఇంటిని పహవాకు అమ్మేశారు. పహవా నుంచే అదే గ్రామంలో థంపి సుమారు 486 ఎకరాల భూమిని అమిపుర్‌లో కొనుగోలు చేశారు. ఆ గ్రామంలోనే ప్రియాంకా కూడా 40 ఎకరాలు కొన్నది. ఆ తర్వాత 2010లో ఆ స్థలాన్ని మళ్లీ పహవాకే అమ్మేసింది. రాబర్ట్ వద్రా, థంపికి సంబంధాలు ఉన్నట్లు గత ఛార్జిషీట్లలో ఆరోపించారు.

హైదరాబాద్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్

- ముగ్గురు అరెస్ట్

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ముఠా సభ్యుల నుంచి 100 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకలకు గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. డ్రగ్స్ పట్టుబడిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

టార్గెట్ డబుల్ డిజిట్

- రంగంలోకి దిగిన అమిత్ షా

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

తెలంగాణ పర్యటనలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. బీజేపీ ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సీనియర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ బీజేపీ నేతల మధ్య కోల్డ్ వార్‌పై అమిత్ షా సీరియస్ అయ్యారు. ఎవ్వరూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడవద్దని ఆదేశించారు. అందరు కలిసికట్టుగా పనిచేస్తే పార్లమెంటు ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. సిట్టింగ్ ఎంపీలు తమ తమ స్థానాల నుంచి పోటీకి సిద్ధం కావాలంటూ సంకేతాలు ఇచ్చారు. ఆ తర్వాత పాతబస్తీ లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని అమిత్ షా సందర్శించారు. అనంతరం కొంగర కలాన్‌లో పార్టీ నేతలతో ఆయన భేటీ అయ్యారు.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, 2024 లోక్‌సభ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం తెలంగాణలో ఒకరోజు పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన శంషాబాద్‌లో భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఆ తర్వాత స్లోఖా సదస్సులో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీజేపీ మండల అధ్యక్షులతో సమావేశమయ్యారు. తెలంగాణకు బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అమిత్ షా అధ్యక్షతన శంషాబాద్‌లో సంస్థాగత సమావేశం నిర్వహించారు.2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 సీట్లలో నాలుగు స్థానాలను కాషాయ పార్టీ గెలుచుకుంది. ఈ సారి ఎన్నికల్లో 10 లోక్‌సభ స్థానాలే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్లాన్‌తో ముందుకు వెళ్ళాలని భావిస్తోంది. దేశంలో మూడోసారి అధికారమే లక్ష్యంగా దూసుకుపోతున్న బీజేపీ, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. పార్టీ ఎన్నికలలో వెనుకబడిన రాష్ట్రాల్లో సత్తా చాటేందుకు పక్కా వ్యూహంతో వెళ్తున్నారు అమిత్ షా.

హిందువుల ఆరాధ్య దైవమైన అయోధ్యలో శ్రీరాముని గుడి

టీ మీడియా, డిసెంబర్ 28, పెద్దపల్లి :

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని గుడి అయోధ్యలో నిర్మించడం, గత ఐదు వందల సంవత్సరాల పోరాట ఫలితంగా భారతదేశంలోని హిందూ బంధువులు అందరూ నిధి సేకరణ చేపట్టి అయోధ్యలో రామ మందిరం నిర్మించడం, జనవరి 22, 2024 సం" ప్రాణ ప్రతిష్ట చేయడం కార్యక్రమంలో భాగంగా, ప్రతి గ్రామ గ్రామాన అయోధ్యలో పూజ జరిగిన శ్రీరాముని అక్షింతలు జనవరి 1 తేదీ నుండి నుండి గడప,గడపకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, సుల్తానాబాద్ మండలానికి, చెందిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీరాముని అక్షింతలు గుడిమెట్ట శివాలయం నుండి ఊరేగింపుగా భజనలతో, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి వేణుగోపాల స్వామి గుడిలో భద్రపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యదర్శి పుట్ట సదయ్య , ప్రయకర్ రావు నాగరాజు, గంధం రాజేష్ , వేగోళం సదయ్య గౌడ్, ఎల్లంకి రాజన్న, కామని రాజేంద్రప్రసాద్, గజఖింకర్ పవన్, సౌదరి మహేందర్ యాదవ్,తుమ్మ రాజ్ కుమార్, ఏనాగందుల సతీష్,రాసురి ప్రవీణ్, అజయ్, తుమ్మ నిశాంత్, అజయ్, కాసం సత్యనారాయణ, తోడుపునూరి రాజేంద్రప్రసాద్, బండారి సూర్యం, మహిళా సోదరిమణులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసిపి విశ్వసనీయతకు మారుపేరుగా నిలవాలి

- సిఎం జగన్

టీ మీడియా, డిసెంబర్ 28, అమరావతి:

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, విశ్వసనీయతకు మారుపేరుగా వైసిపి ఉండాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లతో చర్చించారు. "జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నాం.. ఎక్కడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలి.. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్‌లాంచ్ కార్యక్రమాలు ఉంటాయి.. అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలి.. జనవరి 1వ తేదీ నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3వేలకు పెంపు.. రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నాం.. విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నాం.. జనవరి 1 నుంచి 8వ తేదీ వరకూ పెన్షన్ల పెంపు కార్యక్రమం ఉంటుంది.ఇప్పుడు నెలకు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నాం.. గతంలో పెన్షన్ల సంఖ్య 39 లక్షలు, ఇప్పుడు 66 లక్షలు ఉన్నారు.ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలి. రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం.. జనవరి 23 నుంచి 31 ఆసరా కార్యక్రమం జరుగుతుంది. నాలుగో కార్యక్రమం వైయస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుంది.. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.. అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుంది. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరికీ 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుంది. ఆసరాకోసమే రూ.25,570 కోట్లు ఖర్చు చేశాం.. మూడు విడతలుగా ఇప్పటికే రూ.19,,195 కోట్లు ఇచ్చాం.. చివరి విడతగా 6,394 కోట్లు ఇస్తున్నాం.. జనవరి 23 నుంచి 31వ తారీఖు వరకూ కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.. ఈ కార్యక్రమం ద్వారా 78.94 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారు. మహిళల్లో సుస్థర జీవనోపాధి కల్పించాలన్నదే ఆసరా, చేయూత పథకాల ఉద్దేశం అన్నారు. పెన్షన్ కానుక, ఆసరా, చేయూత లబ్ధిదారుల విజయగాథలను వీడియోల రూపంలో పంపాలి.. పంపిన వాటిలో అత్యుత్తమమైన వాటికి ఈ బహుమతులు ఇస్తాం.. ఇవి మరికొందరిలో స్ఫూర్తిని పెంచుతాయి. ఇక, జనవరి 19 విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. రూ.404 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం.. సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నాం. సచివాలయం స్థాయి నుంచి రాష్ట్రస్థాయివరకూ సామాజిక న్యాయ నినాదం వినిపించాలి. ఈ మార్పునకు ప్రతిరూపంగా అంబేద్కర్ విగ్రహం నిలుస్తుంది" అని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ పోటీతత్వం అలవర్చుకోవాలి

- ఎమ్మెల్యే హరీశ్ రావు

టీ మీడియా, డిసెంబర్ 28, సిద్దిపేట:

చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యతోపాటు క్రీడల్లో పోటీతత్వం అలవర్చుకోవాలని సూచించారు. చదవుతోపాటు ఆటల్లో ప్రతిభ చూపించినవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. సిద్దిపేట ఫుట్‌బాల్ స్టేడియంలో ఇంటర్‌స్కూల్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని జాతీయ స్థాయి ఆటలకు సిద్దిపేట వేదికగా నిలిచిందన్నారు. ఆటలు అదుర్స్ అనేలా అన్ని వేదికలను పట్టణంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని ఆటలకు నెలవుగా సిద్దిపేట మారిందని చెప్పారు. పాఠశాలల స్థాయికే పరిమితమైన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు పంపేల సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 16 రకాల క్రీడలకు సంబంధించిన మైదానాలు, కోర్టులు, సౌకర్యాలను ఏర్పాటు చేశామని, దీంతో అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు అతిథ్యం ఇచ్చామన్నారు. స్విమ్మింగ్ ఫుల్ జాతీయ స్థాయిలో పోటీలకు, బ్యాడ్మింటన్, వాలిబాల్ రాష్ట్ర జాతీయ స్థాయి సెలెక్షన్స్, ఫుట్‌బాల్ సెలెక్షన్స్, రంగనాయక సాగర్ వద్ద జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు సిద్దిపేట వేదికయిందని చెప్పారు.

మూడోసారి గ్రూప్ 2 పరీక్ష మరోసారి వాయిదా

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

తెలంగాణ విద్యార్థులకు మరోసారి నిరాశ ఎదురైయ్యింది. టీఎస్‌పీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష మరోసారి వాయిదా పడింది. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం జనవరి 6,7వ తేదీల్లో పరీక్ష నిర్వహించాలి. అయితే.. ఇటీవల టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తో పాటు మరో ముగ్గురు సభ్యులు రాజీనామా చేయడంతో ఈ పరీక్ష నిర్వహణ కష్టంగా మారింది. ఈ క్రమంలో గ్రూప్-2 పరీక్షను మరోసారి వాయిదా వేస్తూ టీఎస్‌పీఎస్సీ ప్రకటన చేసింది. కొత్త తేదీలను త్వరలో వెల్లడిస్తామని ప్రకటించింది. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా మాయావతిని ప్రకటించాలి

- బీఎస్పీ డిమాండ్

టీ మీడియా, డిసెంబర్ 28, న్యూఢిల్లీ :

బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతిని ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని ఆ పార్టీ ఎంపీ మలూక్ నగర్ డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా మాయావతిని ప్రకటిస్తే.. ఇండియా కూటమిలో చేరేందుకు సిద్ధమని ఎంపీ షరతు విధించారు. బీఎస్పీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ తీసుకెళ్లిందని, అందుకు మాయావతికి ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా మాయావతిని ప్రకటిస్తేనే, 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు సాధ్యమవుతుందన్నారు. ఒక కాంగ్రెస్ పార్టీ దళితుడినే ప్రధాని చేయాలని భావిస్తే, మాయావతి కంటే ఉత్తమమైన మరో వ్యక్తి లేరని ఎంపీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ ప్రతిపాదను అంగీకరిస్తే, ఇండియా కూటమిలో చేరే విషయంపై మాయావతి ఆలోచిస్తారని ఆయన పేర్కొన్నారు. బీఎస్పీకి ఉత్తరప్రదేశ్‌లో 13.5 శాతం ఓటు బ్యాంక్ ఉందని తెలిపారు. మాయావతిని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే 60 స్థానాల్లో గెలవడం ఖాయమని ఆయన చెప్పారు. ఇక సమాజ్‌వాదీ పార్టీతో బీఎస్పీకి విబేధాలు ఉన్నాయన్న వార్తను ఎంపీ మలూక్ నగర్ కొట్టిపారేశారు. ఇండియా కూటమిలో మాయావతి చేరికపై అఖిలేష్ యాదవ్ ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయరని స్పష్టం చేశారు. మాయవతి పట్ల అఖిలేష్ అసంతృప్తిగా ఉన్నారని వస్తున్న వార్తలు అవాస్తవమని ఆయన తేల్చిచెప్పారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ వైఖరి పట్ల అఖిలేష్ యాదవ్ ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. ఎందుకంటే ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యాదవ కమ్యూనిటీకి సీట్లు ఇవ్వకపోవడం పట్ల సమాజ్‌వాదీ పార్టీ కోపంగా ఉందని తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీతో తమకెలాంటి విబేధాలు లేవని ఎంపీ మలూక్ నగర్ మరోమారు స్పష్టం చేశారు.

వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయి

- టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు

టీ మీడియా, డిసెంబర్ 28, అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలన వల్ల అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. బెంగళూరులో నిర్వహించిన టీడీపీ ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో జరుగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికలు అత్యంత కీలకమని ప్రజలు గుర్తించేలా కార్యక్రమాలు నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. పేదరికం లేని సమాజం, పదిమందికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని తన తపన అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే తెలుగు ప్రజలు నంబర్‌వన్ స్థానంలో ఉండాలనేది తన కోరిక అని వెల్లడించారు. భారత్‌లోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. బెంగుళూరులో ఉన్న టీడీపీ శ్రేణులు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వంద రోజుల్లో మీమీ గ్రామాల్లో పర్యటించి వైసీపీ పాలనను ఎండగడుతూ టీడీపీ వల్ల ఏపీకి కలిగే మేలును వివరించాలని కోరారు.



విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే కి వినతి పత్రాన్నిఅందజేసిన ఎస్ఎఫ్ఐ నేతలు

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మెగా రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఎఫ్ఐ నేతలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోనూ,వనపర్తి నియోజకవర్గంలో విద్యార్థుల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 7,792 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉంచడం వల్ల విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి,పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేసి విద్యారంగం అభివృద్ధికి కృషిచేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము.అంతకు ముందు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మెగా రెడ్డి కి ఎస్ఎఫ్ఐ బృందం పుష్పగుచ్చంతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యుగేందర్, మల్లేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పరిధిలో ఇద్దరు సిఐలు సస్పెండ్

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు సీఐలను సస్పెండ్ చేశారు. సీపీ అవినాశ్ మహంతి. కేపీ హెచ్ బీ సీఐ వెంకట్, ఎయిర్ పోర్ట్ సీఐ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భార్యాభర్తల మధ్య వివాదంలో జోక్యం చేసుకుని ఓ వ్యక్తిని చితకబాదిన కేసులో సీఐ వెంకట్ ను , ఓ కేసులో సరిగా విచారణ చేయనందుకు శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు. కొన్ని రోజుల క్రితం నిజాంపేట్ రోడ్ ప్రశాంత్ నగర్ కాలనీలో ఉండే ప్రణీత్ అనే యువకుడిని కేపీహెచ్ బీ పోలీసులు ఓ కేసు ఎంక్వైరీ కోసం విచారణకు పిలిచారు. అయితే పోలీస్ స్టేషన్ లో తనను తీవ్రంగా కొట్టారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బాధితుడు ఆరోపించాడు. తీవ్ర గాయాలైన ప్రణీత్ ముందుగా కొండాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స తీసుకుని మెరుగైన ట్రీట్ మెంట్ కోసం కొన్నిరోజుల తర్వాత గాంధీ ఆస్పత్రికి వెళ్లాడు. ఈ విషయం సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. ఆరోపణలలో నిజం తేలడంతో కెపిహెచ్ బి సిఐను సస్పెండ్ చేశారు.

టీచర్స్ జాబ్స్ స్కామ్ కేసులో పలువురిపై ఈడీ దాడులు

టీ మీడియా, డిసెంబర్ 28, కోల్‌కతా :

టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం కోల్‌కతాలోని తొమ్మిది ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. సీఏలు, వ్యాపారవేత్తలు సహా టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో సంబంధం ఉన్న పలువురు వ్యక్తుల ఇండ్లు, కార్యాలయాలపై ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. వ్యాపారవేత్తలు సుబోధ్ సచర్, అశోక్ యదుకకు చెందిన రెండు ఫ్లాట్లు సహా బుర్రాబజార్‌కు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ నివాసంపై ఈడీ సోదాలు చేపట్టింది. ప్రైమరీ స్కూల్ జాబ్ స్కామ్‌కు సంబంధించి తమ విచారణలో భాగంగా సోదాలు చేపట్టామని ఈడీ అధికారులు తెలిపారు. బుర్రాబజార్, కకుర్‌గచ్చి, ఈఎం బైపాస్ తదితర ప్రాంతాల్లో పలువురు వ్యక్తుల ఇండ్లు, కార్యాలయాలపై సోదాలు జరిగాయని చెప్పారు. డబ్బును దారిమళ్లించడంలో వీరికి ప్రమేయం ఉందని, దీనికి సంబంధించిన పత్రాలు, ఇతర బ్యాంక్ డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- దొంతగాని శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, డిసెంబర్ 28, హుజూర్ నగర్

: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక 20 వార్డులో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,స్థానిక కౌన్సిలర్ దొంతగాని పద్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దరఖాస్తు పత్రాలను వివిధ శాఖల సిబ్బందితో ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు. డిసెంబరు 31,జనవరి 1 సెలవు దినాలు పోగా మొత్తం ఎనిమిది రోజుల పాటు కొనసాగనున్న కార్యక్రమాలలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని వార్డు సభ్యులు సూచించారు. కార్యక్రమంలో నాయకులు పండ్ల హుస్సేన్ గౌడ్,దొంతగాని జగన్,గండు అర్జున్,తురక వీరబాబు, గుడెల్లి అంజి, సింగు రవి,గణపతి, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికి స్వతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే

- ఎండి అజీజ్ పాషా

టీ మీడియా, డిసెంబర్ 28, హుజూర్ నగర్ :

జాతీయ కాంగ్రెస్ పార్టీ139 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణ చేసి పూలమాలలతో అమరవీలకు నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ ఉపాధ్యక్షులు సుంకరి శివరాం యాదవ్,మాజీ వార్డు సభ్యులు సమ్మెట సుబ్బరాజు, పాశం రామరాజు,జింగిరాల సైదులు,పోతుల జానయ్య, శివ పార్వతి,గొట్టేముక్కుల రాములు, కోల మట్టయ్య, శీలం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

- శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

సమాజంలో ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన వారి బంధుమిత్రులు కిరణ్ గౌడ్ స్వామి ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఆ స్వామివారి చల్లని చూపులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాల వేసుకోవడం, స్వామి పూజ చేయడం ప్రతీ ఒక్కరి లో భక్తిభావాన్ని పెంపొందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట, సీనియర్ నాయకులు , నాయకులు,యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 28, తిరుమల :

ఎన్ని విమర్శలు ఎదురైనా కార్మికులకు, ఉద్యోగులకు మేలు చేయడంలో వెనక్కు తగ్గే ప్రసక్తి లేదని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ పండుగ కార్యక్రమం గురువారం ఉదయం తిరుపతి మహతి ఆడిటోరియంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ.. వేలాదిమంది ఉద్యోగులకు తన చేతుల మీదుగా ఇంటి స్థలాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. తన జీవితంలో ఇది మహదానందం కలిగించిన రోజని ఆయన చెప్పారు. 17 సంవత్సరాల క్రితం తాను టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డిని కలిసి ఉద్యోగుల ఇళ్ల స్థలాల విషయమై చర్చించినట్లు చెప్పారు. తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు చేసినట్టు 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఇదే వేదిక మీద తెలియజేశారని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే విషయం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాను సంప్రదించినప్పుడు ఆయన ఉద్యోగులందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇద్దామని చెప్పారన్నారు. అయితే చట్ట ప్రకారం ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే నామమాత్రపు ధరతో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ కూడా ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టీటీడీకి ఇవ్వడంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి కూడా అభినందనీయమన్నారు. ఈవో ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు మంజూరు చేసేలా ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల కోసం 210 కోట్ల రూపాయలు ఉద్యోగుల తరఫున చెల్లించడం చారిత్రాత్మకమని ఆయన చెప్పారు. పాగాలి వద్ద 350 ఎకరాలు త్వరలోనే స్వాధీనం చేసుకుని జనవరి చివరి నాటికి టీటీడీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికీ ఇంటి స్థలం ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. వడమాలపేట దగ్గర ప్రస్తుతం ఉద్యోగులకు ఇస్తున్న ఇంటి స్థలం మార్కెట్ విలువ 40 లక్షల రూపాయలకు చేరుకుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం, ధర్మకర్తల మండలి ద్వారా ఎంత మేలు జరిగిందో ఉద్యోగులు గుర్తించాలన్నారు. అనంతరం సీనియర్ అధికారుల సంఘం తరఫున టీటీడీ పీఆర్వో డా. టి.రవి, పలువురు ఉద్యోగులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

"ప్రజల వద్దకే "ప్రజా పాలన" 6 గ్యారంటీలను అమలు చేస్తాం

పెద్దపల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 28, పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ మండలం, మియాపూర్ గ్రామంలో మరియు పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి పౌరునికి సంక్షేమ పథకాలు అందాలి అనేదే ఈ ప్రజల ప్రభుత్వం యొక్క ఉద్దేశం అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, 6 గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేస్తా అని అలాగే ముందుగానే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు పథకాలను అమలు చేయడం ,మిగతా 4 పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఈ ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, జడ్పీటీసీ, ప్రభుత్వ అధికారులు, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరాలి

- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో నిరుపేదలందరికీ లబ్ధి చేకూరే విధంగా అధికారులు దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని ఎక్కడ ఎవరు కూడా ఇబ్బందులకు గురికాకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రారంభ కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి లో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత పదేళ్ల పాలనలో నిరుపేదలు ప్రభుత్వ పథకాల అమలుకు నోచుకోలేదని కేవలం పైరవీలు, కమిషన్ల ముసుగులో నిరుపేదలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ఇందిరమ్మ పాలనలో ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందాలనే యోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు.డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించే సమయంలో కేంద్రం వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్ వార్, స్థానిక సర్పంచ్ సిద్దయ్య, పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, ప్రజాపాలన ప్రత్యేక అధికారి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ ఇందిరమ్మ,డిఆర్డిఓ నరసింహులు, చీకరుచెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, ముందరి తండా సర్పంచ్ జయంతి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో అష్టలుద్దిన్ ,వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పీఏ ఆత్మహత్య

టీ మీడియా, డిసెంబర్ 28, శ్రీకాళహస్తి

: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పీఏ(పర్సనల్ అసిస్టెంట్) ఆత్మహత్య చేసుకున్నాడు. హౌసింగ్ బోర్డు కాలనీలోని నివాసముండే పీఏ రవి.. తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఫ్యాన్‌కు వేలాడుతున్న రవిని చూసి కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు రవి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. గత నాలుగేండ్ల నుంచి ఎమ్మెల్యే వద్ద రవి పీఏగా పని చేస్తున్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే తరపున వచ్చే వీఐపీలకు తిరుమలలో దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించేవాడు. అయితే ఉన్నట్టుండి రవి సూసైడ్ చేసుకోవడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అప్పుల బాధలే ఆత్మహత్యకు కారణాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

ప్రజా పరిపాలనా కార్యక్రమం ప్రారంభం

- 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన ఎమ్మెల్యే
- మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

టీ మీడియా, డిసెంబర్ 28, గోదావరిఖని :

ప్రజా పరిపాలన ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సభలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అభయ హస్తం పథకం కింద 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, గృహలక్ష్మి,గృహజ్యోతి,చేయూత సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను 29 డివిజన్ బాపూజీ నగర్ గోదావరిఖని లో గురువారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రారంభించడం జరిగినది,అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ... గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలంతా భారీ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన సందర్భంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ సంకల్పమని ప్రతి హామీని నెరవేర్చే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని నా శాయ శక్తుల నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకం అందే విధంగా పనిచేస్తానని అంతేగాకుండా ఎవరైనా దళారులు లబ్ధిదారులతో పథకాలను అందే విధంగా ప్రలోభాలకు గురి చేసినట్లయితే వెంటనే నాకు గానీ సంబంధిత పోలీసు అధికారులకు గానీ సమాచారం ఇచ్చినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని నిరుపేద ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురి కావద్దని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వరరావు,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

టీ మీడియా, డిసెంబర్ 28, చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఆధ్వర్యం లో ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ నాయకులు డా.పగిడాల శ్రీనివాసులు, మందడి చిదంబర్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశం లో 49 ఏళ్లు అధికారం లో వుండి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి ఎన్నో సంక్షేమ పథకాల ను ప్రవేశ పెట్టింది అని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకుంటుండగా తల్లుల కడుపు కోతను చూడ లేక సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.వచ్చిన తెలంగాణ ను అప్పుల రాష్ట్రం గా మార్చిన ఘనుడు కెసిఆర్ అని విమర్శించారు.రాష్ట్రం లో కేసీఆర్ నియంతృత్వ పాలన కు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని,కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని,ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల లో ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల కు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల లో ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో ప్రతి పక్ష నాయకులు రైతు భరోసా పథకం పై దృష్ ప్రచారం చేస్తున్నారని, కొంత ఆలస్యమైనా రైతుల కు రైతు బంధు పథకం డబ్బులు అకౌంట్లో జమ అవుతాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుల తో పాటు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,మండల సీనియర్ నాయకులు ఈదన్న యాదవ్,యువ నాయకులు రాజ్ కుమార్ నాయుడు,కిరణ్ కుమార్ గౌడ్,గంగారి శ్రీనివాసులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన అభయాసం గ్యారంటీలో దరఖాస్తులు

టీ మీడియా, డిసెంబర్ 28, పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ ,మండలం, నారాయణరావు పల్లె లో,గ్రామసభ కార్యక్రమంలో ఆర్ గ్యా రంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం,రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి,చేయూత పథకం, కింద లబ్ధిదారుల నుండి అప్లికేషన్ వచ్చాను, ఆ గ్రామ సర్పంచ్ మోలుగురి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ సుల్తానాబాద్ ఎంపీడీవో శశికళ, తెలిపారు. గ్రామ సభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వారికి సంబంధించినదరఖాస్తు చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేశ్వరి, కార్యదర్శులు వేముల సురేష్,పాపయ్య, ప్రమోద్,అంగన్వాడి టీచర్ దొంగల పద్మ,ఆశా కార్యకర్త రమణ,మహిళా నాయకురాలు స్వర్ణలత, గుర్రం సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

హన్మంతుని పేట గ్రామంలో కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 28, పెద్దపల్లి :

139వ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని పెద్దపల్లి మండలంలోని హమ్మంతుని పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన పెద్దపల్లి శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు. అనంతరం మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లలితా పబ్లిక్ స్కూల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- తూడి మేఘరెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా ఉన్నత పాఠశాల 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 సంవత్సరాలు, ఒకే పేరుతో లలితా పబ్లిక్ పాఠశాలను, నడుపుతున్న కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రైవేటు పాఠశాలలు, ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి నవ సమాజ నిర్మాణానికి, కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు.ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్, సంచిత్ గాంగ్ వార్, కౌన్సిలర్లు, ఆచారి, వెంకటేష్, శంకర్ ప్రసాద్, ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబా అవార్డు 2023 లో పాల్గొన్న సర్పంచ్ లావణ్య

టీ మీడియా, డిసెంబర్ 28, గోదావరిఖని :

మిస్ స్టార్ ఇండియా కాంపిటేషన్ 2023 బ్యూటీ అవార్డ్స్,ఫ్యాషన్ అవార్డ్స్ లో స్పెషల్ గెస్ట్ గా పాల్గొన్నా ముస్త్యాల గ్రామ సర్పంచ్ ఇంటర్ నేషనల్ అవార్డ్ గ్రహీత రామగిరి లావణ్య,పాల్గొనడం జరిగింది.బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ది పార్క్ హోటల్ లో సౌత్ ఇండియా ఇన్సులేసర్స్ అవార్డ్ ప్రోగ్రాం లో పాల్గొనడం జరిగిందని సర్పంచ్ అన్నారు.ఈ అవార్డ్ ప్రోగ్రాం లో స్పెషల్ గెస్ట్ గా నన్ను ఆహ్వానించడం నాకు ఎంతో ఆనందం గా ఉందని, నాకు ఈ అవకాశం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని సర్పంచ్ అన్నారు.

ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపి అంగన్వాడీలు నిరసన

టీ మీడియా, డిసెంబర్ 28, మహానంది:

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆయనకు అంగన్వాడీలు పోస్ట్ కార్డులు పంపారు.గురువారం మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం సిఐటియు ఆధ్వర్యంలో 17 వ రోజు అంగన్వాడి కార్యకర్తలు పోస్ట్ కార్డుల ద్వారా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని, రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని,సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని, అంగన్డీ వర్కర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు చండీ దేవి, సావిత్రి, లక్ష్మీనారాయణ, ఫాతిమా , సరస్వతి,పుష్పకల, మరియమ్మ, షాహిన్, సావిత్రి, విజయ, ఉమా మహేశ్వరి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

అచ్యుతాపురం గ్రామంలో బి గాంధీ బిజెపి గ్రామ అధ్యక్షుడు పుట్టిన రోజు సందర్భంగా నిస్వార్థ ఆర్గనైజేషన్ రిజిస్టార్ నెం : 455/2022. సెల్ : 9849893907 రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లడ్ డొనేషన్ చేసిన దాతలు కొత్త శేఖర్, గౌనికాడి రమేష్, ముమ్మాళ్ళ ప్రవీణ్ నాయుడు,గుజ్జుల రమేష్, బి గాంధీ,బి మన్నెంకొండ,మహేష్ యాదవ్,హరీష్, భాస్కర్ ముదిరాజ్, అశోక్ చిలుమర్తి,నాని,చెవ్వ గణేష్, బాలకృష్ణ,నాయిని విజయ్,ముమ్మల గణేష్, యాదగిరి, దినేష్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, ఉప సర్పంచ్, లక్ష్మీ, గంగన్న, ఈ కార్యక్రమానికి సహకరించిన ఎస్. వంశీ, డి రాజశేఖర్, కొత్త ప్రశాంత్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 28, గోదావరిఖని :

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లక్ష్మీ నగర్ లో రీగల్ షుమార్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరైన అనంతరం కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ తో జెండా ఆవిష్కరణ చేశారు. ఆ తర్వాత రామగుండం ఎమ్మేల్యే రాజ్ ఠాకూర్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలనీ, పేద బడుగు బలహీన వర్గాలలో సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన తెలంగాణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి ప్రముఖమైన రోజున కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతున్నదని, ఇటువంటి సదవకాశాన్ని అర్హులైన ప్రతీ పేద కుటుంబాలు వినియోగించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లో తీసుకువెళ్ళడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా నిన్న జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సిపిఐ అనుబంధ సంఘమైన ఏ.ఐ టీ.యు.సీ నాయకులకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఆదరించి ఓట్లు వేసిన కార్మిక సోదరులందరికీ పేరుపేరునా శిరస్సు వంచి నమస్సులు తెలియజేస్తున్నానని, రానున్న రోజుల్లో సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ నాయకత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ నా లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగ స్వామి, నాయకులు పెద్దెల్లి ప్రకాష్,గట్ల రమేష్, కార్పొరేటర్ ఎండీ ముస్తఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్,దాసరి సాంబమూర్తి, ధూళికట్ట సతీష్, కళ్యాణి సింహాచలం, బొమ్మక రాజేష్,గడ్డం శేఖర్,ఫజల్, ఈదునూరి హరి ప్రసాద్,అప్పసి శ్రీనివాస్,పంజా శ్రీనివాస్,అభిలేష్, మల్లయ్య గౌడ్ , సాజీద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మధిర మండలంలో ప్రారంభమైన ప్రజా పాలన

- దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

టీ మీడియా, డిసెంబర్ 28, మధిర :

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తు స్వీకరణ ప్రారంభమైనది. మధిర మండలం సైదల్లిపురం గ్రామంలో మధిర మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ ఆరు గ్యారెంటీ పథకాల అమలు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు నుండి జరుగు గ్రామ సభలలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులకు అందే విధంగా చూడగలరని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా మీరే దగ్గరుండి వారి దరఖాస్తులను ప్రజా పాలన గ్రామ సభలొ అధికారులకు అందజేయండి. 28 తేదీ నుండి 6 తేదీ వరకు మీమీ గ్రామాలలో గ్రామంలోని కుటుంబాల సంఖ్యను బట్టి ఒకటి రెండు డెస్కులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒక అధికారి అక్కడే ఉండి దరఖాస్తులను స్వీకరిస్తారు, మీకు షెడ్యూల్ వచ్చిన విధంగా మీ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించబడతాయి. ఆ గ్రామసభ నిర్వహణ సమయంలో మన కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు అందరూ అక్కడే ఉండి అధికారులకు సహాయ సహకారాలు అందించగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రఫీక్ సైదల్లిపురం గ్రామ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు అర్.ఐ లు జయకృష్ణ, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులుకు లబ్ధి కోసం ప్రజాపాలన

- కలెక్టర్ విపి గౌతమ్

టి మీడియా, డిసెంబర్ 28,ఖమ్మం బ్యూరో :

అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నగరంలోని 29వ వార్డు ప్రొ. జయశంకర్ పార్క్, ముదిగొండ మండలం ఖానాపురం, నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పాల్గొన్నారు. సభ ఏర్పాట్లు, కౌంటర్లు, స్వీకరించిన దరఖాస్తులు, ఏ ఏ పథకాలకు సంబంధించి దరఖాస్తుల్లో పేర్కొంటున్నది కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రశీదు తీసుకుంటున్నది లేనిది ప్రజలను అడిగి, రశీదు తప్పక తీసుకొని, భద్రపర్చుకోవాలని తెలిపారు. కౌంటర్లలో విధులు నిర్వర్తించే అధికారులకు , ప్రజల నుండి వచ్చే దరఖాస్తుల్లో, అన్ని వివరాలు పొందుపర్చారా, వదిలిన వివరాలు అవసరం లేదని వదిలేశారా, పరిశీలించి తీసుకోవాలని, ప్రజల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. జిరాక్స్ తీసిన అప్లికేషను ఫారాలు పూరించి సమర్పించ వచ్చని తెలిపారు. సభల్లో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 62 బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వార్డులు/గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు ఫారంలు ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నామని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి సభ వద్దకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని , కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని, అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సభ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, దరఖాస్తు నింపడంలో అధికారుల సహాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రజల దగ్గర ఉన్న ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు సమర్పించాలని, ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు అడగడం లేదని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాల డాటా నమోదు చేసుకొని, ప్రభుత్వం పథకాల అమలులో అర్హులకు వర్తింపజేస్తామని ఆయన అన్నారు. అర్హుప్రజల వద్దకు పాలన తేవాలని, వారి వద్దకు వెళ్లి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన సభ సమయంలో అందుబాటులో లేని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, 6 జనవరి వరకు తమ దరఖాస్తులు వార్డ్, గ్రామ పంచాయతీల్లో అందజేయవచ్చని ఆయన అన్నారు. షెడ్యూల్ విషయమై ముందస్తు గా టాం టాం ద్వారా స్వచ్ఛ ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. అర్హులు ఒక్కరు మిగిలిపోకూడదని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా, చిత్తశుద్ధితో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఒక సువర్ణ అవకాశంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఖమ్మం 29వ డివిజన్ కార్పొరేటర్ కె. సరిత, ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఖమ్మం మునిసిపల్ సహాయ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ముదిగొండ జెడ్పిటిసి దుర్గ, ఖానాపురం సర్పంచ్ ఉష, ఆరెగూడెం సర్పంచ్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి చెంచుల అభివృద్ధికి పాటుపడి ఉంటా

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

ఆదివాసి చెంచుల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుబడి ఉంటానని, ప్రభుత్వపరంగా ఆదివాసీలకు రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలను మొదటి ప్రాతిపదికన పెబ్బేరు మండలం కేంద్రంలోని ఆదివాసీలకు అందేలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు పట్టణంలోని ఆదివాసీ చెంచు కుటుంబాలకు భరోసా కల్పించారు.గురువారం ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవానికి పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఆయన ఆదివాసి చెంచు కాలనీ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల మధ్యన కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి చెంచులను ఐటిడిఏ (%ఙ్ఘ%)జనాభా లిస్టులో చేర్పించాలని ఎమ్మెల్యేని కోరారు.ఆదివాసి చెంచులకు రావలసిన ప్రభుత్వ సహాయ సహకారాలు అందడం లేదని పలుమార్లు నాగర్కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ కార్యాలయంలో ఆర్జీ పెట్టుకున్న వారు ఇప్పటివరకు స్పందించడం లేదని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ తో మాట్లాడారు వీలైనంత త్వరగా పెబ్బేరు మండల కేంద్రంలోని ఆదివాసి చెంచుల సమస్యను పరిష్కరించాలని వారికి సూచించారు.అనంతరం చెంచుల సౌకర్యార్థం కాలనీలో నిర్మించిన కామన్ హాల్ వినియోగంలోకి తీసుకురావాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దాంతో ఎమ్మెల్యే కామన్ హాల్ ను సందర్శించి పరిశీలించారు. వీలైనంత త్వరగా కామన్హాలను సైతం అందుబాటులోకి తీసుకొస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు మహానంది, లక్ష్మయ్య మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్ విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు అశ్వినిసత్యం, వెంకట రాములు, ఎల్ల స్వామి, మండల నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మీ

టీ మీడియా, డిసెంబర్ 28, చింతూరు :

గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలో ఏడుగురాళ్ళపల్లి సచివాలయంలో పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే ధనలక్ష్మి గారు. గ్రామలలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో మన ప్రభుత్వంలో మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడా ఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారికి, సరిచేసి, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి ,వైస్ ఎంపీపీలు, సర్పంచులు సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారదులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ బకాయిలు ఇప్పించండి

- ఏఐబి (ఎస్)ఎన్ హెల్ప్ లైన్ వినతి

టీ మీడియా, డిసెంబర్ 28, హైదరాబాద్ :

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చెందిన బకాయిలు వెంటనే చెల్లించి, లబ్దిదారులు, దరఖాస్తుదారులను, పరిషత్ ఉద్యోగులను ఆదుకోవాలని అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్)నెట్ వర్క్ హెల్ప్ లైన్ ద్వారా, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్కను కోరారు. లేఖ ఇలా.... శ్రీయూత గౌరవనీయులైన మల్లు బట్టీ విక్రమార్క (తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి)గారికి

విషయం : తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లబ్దిదారులు, ఉద్యోగుల గురించి

పేద బ్రాహ్మణుల కోసం గత ప్రభుత్వం తెలంగాణ బ్రహ్మణ సంక్షేమ పరిషత్ (సొసైటీ) ఏర్పాటు చేసింది. వివిధ పథకాలు ద్వారా ఎంపిక అయిన లబ్ది దారులు ఖాతా లో డబ్బులు వేసే వారు. పరిషత్ కు అవసరమైన సిబ్బంది ఇవ్వక పోవడం తదితర కారణాలు తో విచారణలు ఆలస్యం అయి 2021, 2022 లో దరఖాస్తులు చేసుకున్న వారి ఎంపీకలు 2023 లో ఎన్నికల నోటిఫికేషన్ ముందు పూర్తి చేసారు. ఎన్నికల కోడ్ మూలంగా పరిషత్ లోని బెస్ట్ స్కీమ్ లో ఎంపిక అయిన బ్రాహ్మణ లబ్ధిదారులకు, విదేశాల్లో చదువుతూ వివేకానంద ఓవర్సీస్ పథకం క్రింద ఎంపిక అయిన వారిని అర్హులుగా గుర్తించి కూడా నేటికీ ఖాతాల్లో డబ్బులు వేయలేదు. మరికొందరికి ఇంటర్వులు పూర్తి అయినా క్షేత్ర స్థాయి విచారణలు ఆగిపోయాయి. ఇంకొందరు ధరఖాస్తుదారులకు అసలు ఇంటర్యూలు కూడా జరగలేదు. మూడు రకాల క్యాటగిరి ల సమస్యలలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ దరఖాస్తు దారులు ఉన్నారు. అదే విధంగా పరిషత్ లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలలు గా వేతనాలు లేవు. జనవరి 1కి నాల్గవ నెల వస్తుంది. పెద్ద మనసుతో బ్రహ్మనత్వం కలిగిన తమరు పరిశీలించి చర్యలు తీసుకోగలరు. అదే విధంగా ఇప్పుడు ఉన్న సోసైటీ ని రాష్ట్ర బ్రాహ్మణ సోసైటీ గా (తెలంగాణ రాష్ట్ర కొ ఆపరేటివ్ బ్యాంక్) లాగా మార్చి, జిల్లాస్థాయి లో బ్రాహ్మణ సహకార ప్రాధమిక సొసైటీ లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

ఇట్లు

అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్) నెట్ వర్క్ హెల్ప్ లైన్

కన్వీనర్ : శనగపాటి మురళి కృష్ణ

8919710365

కో -కన్వీనర్ లు :

1. రావుల పాటి శ్రీనివాసరావు
2. శివరాజు శ్రీ రమ
3. తెరాల శ్రీనివాస శర్మ

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

టీ మీడియా, డిసెంబర్ 28, హుజూర్ నగర్ :

ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల దరఖాస్తులను నింపి వార్డు అధికారులకు కాంగ్రెస్ నాయకులు షేక్ మన్సూర్ అలీ అందించారు. 28న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీల అమలు పథకాన్ని హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులోని 375 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రజా పాలన దరఖాస్తులను ఐదో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మన్సూర్ అలీ వర్తక సంఘం భవనంలో ప్రజలకు అందించి, వాటిని నింపి వార్డు అధికారులకు అందించినారు. పేద ప్రజలు అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమం నేటి నుంచి జనవరి 6 వరకు కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో వార్డు అధికారి సతీష్ వెంకటేశ్వర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జనవరి 2న సదరం స్లాట్ బుకింగ్

- డిఆర్డిఓ వి. శ్రీధర్

టీ మీడియా, డిసెంబర్ 28, పెద్దపెల్లి :

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జనవరి 2న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ అన్నారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్నవారు జనవరి 4, 25 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ ల కొరకు, దృష్టి లోపం ఉన్నవారు జనవరి 11 నాటి స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జనవరి 18వ తేదీ స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు జనవరి 25 నాటి స్లాట్ నమోదు కొరకు జనవరి 2న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం,మెడికల్ క్యాంపులకు, వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు, వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను, తీసుకొని రావాలని, డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ తెలిపారు.

పారంపర్య వైద్య మహా సంఘం, సాంప్రదాయ వైద్యులకు

- నిరంతర ఔషధ విజ్ఞాన సదస్సు

టీ మీడియా, డిసెంబర్ 28, చింతూరు :

పారంపర్య మహా సంఘం, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆఫ్రిన్ ఆయుర్వేద వైద్యశాల నిమ్మలగూడెం ప్రాంగణంలో నిర్వహించిన. సాంప్రదాయ వైద్య విధానం పై అవగాహన ఔషధాల తయారీ గురించి శిక్షణ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆయుష్ ప్రొఫెసర్ సురేష్ జకోటియ మాట్లాడుతూ సాంప్రదాయ పారంపర్య వైద్యం నేడు మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందని అల్లోపతి వైద్యానికి లొంగని మొండి రోగాలు సైతం నయమవుతున్నాయన్నారు. వనమూలిక వైద్యంలో వైద్యులు తొలుత రోగాన్ని నిర్ధారిస్తే సగం సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఒక మూలిక 100 రకాల జబ్బులను నయం చేసే సంజీవినిల పనిచేస్తుందన్నారు. మన వైద్య విజ్ఞానం మనతోటే అంతరించకుండా మన వారసులకు తరఫున ఆయుర్వేద వనమూలిక వైద్యంలో మెలుకవలు నేర్పి భావితరాలకు ఆరోగ్యాన్ని ఆయుష్షుని ప్రసాదించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆయుర్వేద వైద్యులు మొహమ్మద్ గని మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ అటవీ ప్రాంతంలో ఎంతో విలువైన ఔషధ మొక్కలు పుష్పలంగా ఉన్నాయని తాను సందర్శించిన ప్రతిసారి ఎన్నో విలువైన మొక్కలు తన దృష్టికి వచ్చాయన్నారు. అంతరించిపోతున్న ఔషధ మొక్కలను ప్రతి ఒక్కరు కాపాడి ఆయుర్వేదాన్ని బ్రతికించాలని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాలు 40% నేచర్ వైద్యంతోనే రోగాలను న్యాయం చేసుకుంటున్నారని భారతదేశం లాంటి విశాలమైన వనరులు ఉన్న క్రమంలో సంజీవిని లాంటి వనమూలికలు ఏజెన్సీ ప్రాంతంలో ఉండటం మన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కరోనా మహమ్మారి వైద్య నిపుణులు ఆనందయ్య మాట్లాడుతూ ఆయుర్వేదంలో ముందుగా రోగికి మానసిక ధైర్యం కలిగించాలని అప్పుడే మనం ఇచ్చే మూలికా వైద్యం నూటికి నూరు శాతం గుణం చూపెడుతుందన్నారు. ఆయుర్వేదంతో పాటు మానసిక ధైర్యం రోగిని త్వరితగతిన స్వస్థత చేకూరిలా చేస్తుందన్నారు. అనంతరం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ వారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరంతర వైద్య విధాన సదస్సుకు అనేకమంది ఆయుర్వేద వైద్యులు హాజరు కావడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రం తో పాటుగా మెడికల్ స్టోర్. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్లను ఆయుర్వేద వైద్యులు ప్రారంభించారు. ఆంధ్ర, తెలంగాణ, చత్తీస్గడ్, ఒడిస్సారాష్ట్రాలకు చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వారి సేవలను గుర్తించి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ మెమెంటో తో పాటుగా ప్రదర్శన

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి పట్టణంలో కొత్త బస్టాండ్ దగ్గర కొత్తగా ఏర్పాటు చేసిన స్తూపం దగ్గర కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అందరికీ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ అంటే ఒక గొప్ప చరిత్ర అలాంటి కాంగ్రెస్ పార్టీని జెండా కింద పనిచేయడం ఎంతో గర్వంగా ఉంది అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం తెలంగాణలో ప్రజా పాలన డిసెంబర్ 28 నుంచి గ్రామ సభలు ప్రారంభమైనవి గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను వివరించి దరఖాస్తుల స్వీకరణ అర్హులైన వారికి అందరికీ లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో అవినీతి పైరవులకు ఆస్కారం లేకుండా గ్రామ సభల్లో అర్జుల ఎంపిక తెలంగాణలో గ్రామసభలు ప్రారంభించడం జరిగింది ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందరికీ చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ 5 గ్యారెంటీల ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూతి నారాయణ, బ్రహ్మం చారి, జయసుధ, మధు గౌడ్, సుమిత్ర యాదగిరి, లక్ష్మి, రవియాదవ్, షఫీ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ డిసిసి అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్, మాజీ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి పట్టణ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, సేవాలాల్ ఉపాధ్యక్షులు హర్షద్, జానంపేట నాగరాజు, ఉమ్మల రాములు, రామ్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్ రెడ్డి, జయనందం, ఎస్ఎల్ఎన్ రమేష్, గంధం చిట్టెమ్మ, వీణాచారి, మహమూద్ లతీఫ్, మహమ్మద్ అస్లం, మహమ్మద్ జాంగిర్, మహమ్మద్ అనూష, అలీ అస్లం, పటేల్, ఆల్రా నసీర్, రఘు యాదవ్, ఇంతియాస్, పాతకోట రాజు, రాముల యాదవ్, మసికొండ సుక్కరాజు, రంజిత్ కుమార్, సోంనాథ్, ముఖిద్ కుర్తి, నరేష్, కొమ్ముటిల్లు మొబీన్ పజిల్, శివ నాయుడు, శ్రీకాంత్, ఆదిత్య, శశి ,వినయ్ భాను మతిన్ దిలీప్ అనిల్ అమిద్ వెంకటేష్ కుమ్మరి శ్రీను గంధం బాలు రవి యాదవ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, డిసెంబరు 28, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ హై స్కూల్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన వనపర్తి మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం పాఠశాలను స్థాపించి ఒకే పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల, లలిత పబ్లిక్ హైస్కూల్ అని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగవరం రామకృష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఆనంద్, కార్యాలయ సిబ్బంది, శ్రీనాథ్, రేణు కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీవెనలతో.. ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలి

టీ మీడియా, డిసెంబర్ 28,జవహర్ నగర్ :

అయప్ప దీవెనలతో ప్రజలంతా సుఖంతోషాలతో మెలగాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గురువారం కార్పొరేషన్లోని మేయర్ మేకల కావ్య నివాసంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మేల్యే మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, యువజన విభాగం నాయకుడు భార్గవ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభయ హస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణ

- పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

టీ మీడియా, డిసెంబర్ 28, చిన్నంబావి :

చిన్నంబావి మండలం గడ్డ బస్వాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మందడి సత్యరాణి, ఆధ్వర్యం లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభయ హస్తం పథకం లో భాగంగా ఆరు గ్యారింటిల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. తహశీల్దార్ ఇక్బాల్, మాట్లాడుతూ.. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వ తేదీ వరకు ప్రజలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్ ఆసియా బేగం,ఏపీఎం మద్దిలేటి, పంచాయితీ కారయదర్శి రమేష్ రెడ్డి, సి.సి.తిరుపతయ్య, అంగన్వాడీ టీచర్ వేనమ్మ, వైద్య సిబ్బంది రాధిక,రేషన్ డీలర్ ఇంద్ర సేన నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పకడ్బందీగా పరిశీలించాం

ఎక్స్పెండిచర్స్ మానిటరింగ్ అధికారి రాజేంద్ర సింగ్

టీ మీడియా, డిసెంబర్ 28, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనంలో వనపర్తి నియోజకవర్గ, ఎమ్మెల్యే అభ్యర్థులు వారి ఏజెంట్లతో సమావేశం నిర్వహించిన, ఎక్స్పెండిచర్స్ మానిటరింగ్ అధికారి రాజేంద్ర సింగ్, మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అభ్యర్థులు పెట్టిన రోజువారి ఖర్చులను, వారి యొక్క బృందము క్షుణ్ణంగా పరిశీలించిందని ఆయన అన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులతో పోలిస్తే, స్వతంత్ర అభ్యర్థులు చాలా తక్కువ ఖర్చు, పెట్టారని, ఆయన అన్నారు, ఈ సమావేశంలో, రిటర్నింగ్ అధికారి, తిరుపతిరావు, స్వతంత్ర అభ్యర్థిలు గంగవరం రామకృష్ణారెడ్డి, దయానంద్, రాములు, డిఎస్పీ పార్టీ అభ్యర్థి బంకల ఎల్లయ్య, బిఎస్పి అభ్యర్థి మైబూస్, ప్రజా ఎక్తా పార్టీ అభ్యర్థి కమ్మరి సూర్య ప్రకాష్ అన్ని ప్రధాన పార్టీల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణంలో మహిళల అత్యుత్సాహం

- కన్నీళ్లు పెట్టుకున్న మహిళా కండక్టర్

టీ మీడియా, డిసెంబర్ 28, బూర్గంపాడు :

ఎంకి పెళ్లి.. సుబ్బి సావు కొచ్చినట్లుగా ఉంది ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉద్యోగుల పాలిటి శాపంగా మారింది. బస్సులో ఖాళీ లేదు, అన్నందుకు ఓ మహిళా కండక్టర్ను దూర్భాషలాడారు మహిళా ప్రయాణికులు. ఈ బస్సు మాది, నీతో పనేంటి అంటూ మహిళా కండక్టర్తో గొడవకు దిగారు. ఏం చేయాలో తెలియక బస్సులో నుండి దిగిపోయిన మహిళ కండక్టర్ బోరుమంటూ విలపించారు. అసలు ఏం జరిగింది, ఎలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనే హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. మహాలక్ష్మీ పథకం అమలులోకి వచ్చిన నాటి నుండి మహిళలతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఉచిత ప్రయాణం పేరుతో రోజుకు వేలాది మంది మహిళలు రాకపోకలు సాగిస్తున్న దృశ్యాలను మనం చూస్తూనే ఉన్నాం. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళలు మాత్రం ఓ అడుగు ముందుకేసి బస్సుల్లో డ్రైవర్ ఉంటే చాలు కండక్టర్ మాకు అవసరం లేదంటూ మహిళా కండక్టర్లకు చుక్కలు చూపించారు. అంతేకాదు కూర్చోవడానికి కూడా సీట్లు లేకుండా చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు లో ఓ మహిళా కండక్టర్ వెళ్తున్న బస్సును

అకస్మాత్తుగా ఆపి అందులో నుంచి దిగిపోయి బోరున విలపించింది. అసలేం జరిగిందో అర్థం కాని స్థానికులు ఆమె వద్దకు వెళ్లి సముదాయించే ప్రయత్నం చేశారు. అసలేం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆ మహిళా కండక్టర్ చెప్పిన మాటలు విని స్థానికులు అవాక్కయ్యారు.భద్రాచలం నుండి కొత్తగూడెం వెళ్లే పల్లె వెలుగు బస్సు సారపాక వచ్చేసరికి పూర్తిగా మహిళలతో నిండిపోయింది. దీంతో కనీసం నిలబడడానికి కూడా బస్సులో చోటు లేక పోవడంతో జీరో టికెట్ ఇచ్చేందుకు కాస్త జరగమంటూ మహిళా కండక్టర్ ప్రయత్నించింది. ఒక్కసారిగా కొందరు మహిళలు ఆమెపై విరుచుకుపడ్డారు. నానా బూతులు తిడుతూ దుర్భాషలాడారు. ఈ బస్సు మాది. డ్రైవర్ ఉంటే సరిపోతుంది. నీతో అవసరం లేదంటూ, ఆమెను తిట్టడంతో తట్టుకోలేని మహిళా కండక్టర్ రన్నింగ్ బస్సును నిలిపివేసి బోరున విలపిస్తూ దిగిపోయింది. ఓ మహిళా కండక్టర్ అని కూడా చూడకుండా సాటి మహిళలే ఆమె పట్ల ప్రవర్తించిన తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. దీంతో ఆమె మనస్థాపం చెంది ఇలా అయితే ఉద్యోగం చేయలేమంటూ ఆవేదన స్థానికులను కూడా కలచి వేసింది. పై అధికారులకు జరిగిన విషయం చెప్పిన ప్రభుత్వ స్కీం కాబట్టి మనమేం చేయలేం అంటూ చేతులెత్తేయడంతో చేసేదేమీ లేక మళ్ళీ అదే బస్సులో వెళ్ళిపోయింది ఆ మహిళ కండక్టర్..ఉచిత ప్రయాణం పేరుతో మహిళలు అవసరం లేకున్నా ప్రయాణాలు చేస్తూ, ఓ పక్క ప్రభుత్వానికి నష్టం కలిగించడంమే కాక ఆర్టీసీ ఉద్యోగులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఓ మహిళ కండక్టర్ పట్ల సాటి మహిళలే ఇలా ప్రవర్తించడం ఎంతో బాధాకరమని ఆ దృశ్యాలను చూసిన కొందరు స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణానికి సంబంధించి కొన్ని నిబంధనలు తీసుకు రావాలని, లేదంటే ఇలాంటి ఇబ్బందులు ఉంటాయని ప్రయాణికులు అంటున్నారు.

రాయుడు పొలిటికల్ ఇన్నింగ్స్

- జగన్ సమక్షంలో వైసీపీలోకి

టీ మీడియా, డిసెంబర్ 28, తాడేపల్లి:

భారత మాజీ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు సిఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి పాల్గొన్నారు. గుంటూరు లోక్సభ స్థానం నుంచి ఆయన ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏపీ సీఎం జగన్ను గతంలోనే కలిశారు రాయుడు. తన టీమ్ %జూఖ% ఇటీవల గెలిచిన %ఖూా%2023 ట్రోఫిని సీఎంకు చూపించారు. గత కొంతకాలంగా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని అంబటి రాయుడు వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన అంబటి రాయుడుకి దూకుడుతనం ప్రదర్శించే తత్వం ఉంది. కాపు సామాజికవర్గానికి చెందిన అంబటి రాయుడు ఇటీవలి కాలంలో గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక పరిస్థితులపై ఓ అంచనాకు వచ్చాక.. వైసీపీలో చేరారు.అంబటి రాయుడు..ఒక మధ్యతరగతి కుర్రాడి తడాఖా..! మహానగరాల్లో పుట్టినవాళ్లే క్రికెట్లో ఎత్తుకు ఎదుగుతారు అన్న వాదన తోసిపుచ్చి.. విజేతగా ఎదిగిన తెలుగు తేజం! కెరీర్లో ఎన్ని అవరోధాలు ఎదురైనా ధైర్యంగా నిలబడ్డ నిజమైన ఫైటర్..! ఎంతమంది తొక్కేయడానికి ట్రై చేసినా..రెట్టించిన ఉత్సాహంతో పైకి లేచిన రియల్ హీరో. 2019లోనే క్రికెట్కు రిటైర్మెంట్ చెప్పిన అంబటి రాయుడు, ఈ ఏడాది ఐ పి ఎల్ కు గుడ్ బై చెప్పాడు.అంబటి రాయుడు పేరు చెప్పగానే.. వెంటనే గుర్తొచ్చేది 2019 వరల్డ్ కప్ సెలక్షన్ వివాదం. తనను వరల్డ్ కప్కి ఎంపిక చేయకపోవడంపై అంబటి రాయుడు తొలిసారి పెదవి విప్పాడు. 2019 వరల్డ్ కప్ కోసం తాను నాలుగేళ్ల ముందనుంచే సన్నద్ధం అయ్యానని రాయుడు చెప్పాడు. 2018లో బీసీసీఐ నుంచి వరల్డ్ కప్ కోసం ప్రిపేర్ కావాలనే సంకేతాలు అందాయని చెప్పాడు. కానీ 2019 వరల్డ్ కప్కి ముందే.. తనను ఎంపిక చేయరనే సంకేతాలు కనిపించాయని రాయుడు చెప్పాడు. ఐపీఎల్ సమయంలో విమానం దిగి ఫోన్ స్విచ్ఛాన్ చేయగానే.. వరల్డ్ కప్ కోసం ప్రకటించిన జట్టులో తన పేరు లేదని తెలిసిందని రాయుడు చెప్పాడు. దీంతో తాను నిరాశ చెందానన్నాడు. నాలుగో స్థానం కోసం తనను ఎంపిక చేయాలని అనుకున్నారని.. ఆ స్థానానికి సరిపడే రహానే లాంటి మరో బ్యాటర్ను తీసుకుంటే ఫర్వాలేదు కానీ.. ఆల్రౌండర్ను ఎంపిక చేయడం ఆశ్చర్యపరిచిందన్నాడు.

ప్రజా పాలనలో లబ్ధిదారుల దరఖాస్తులు

టీ మీడియా, డిసెంబర్ 28, రేవల్లి :

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమం మంగళవారం మండలంలోని శానాయిపల్లి గ్రామంలో మొదటి రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీఓ భవాని మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చని మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులో జారీ తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు నేటి నుండి షెడ్యూలు ప్రకారం జనవరి 6 వరకు కొనసాగుతుందని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు అధికారులు స్వీకరిస్తారని చెప్పారు. ఇప్పటివరకు శానాయి పల్లిలో 169 కుటుంబాలు ఉండగా అందులో 155 కుటుంబాలకు సంబంధించిన వారు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారని, మిగతావారు దూర ప్రాంతంలో ఉన్న వారందరికీ సమాచారం పంపించి వారి వారి దరఖాస్తులు ఎమ్మార్వో గారికి లేదా ఎంపీడీవో గారికి వచ్చేనెల ఆరవ తారీకు వరకు చేసుకోవాలని సమాచారం అందించాలని వారు కోరారు. వివిధ పథకాల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ తో పాటుగా, ఆన్లైన్ లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు, నాగపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుల్తాన్, నాయకులు వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీల పథకాలు అందరు దరఖాస్తులు చేసుకునేలా చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సంతకం ఆరు గ్యారెంటీ పథకాలపై చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రభుత్వం అంటేనే ప్రజలకు జవాబుదారీతనం ప్రభుత్వం కూడా ప్రజలందరికీ జవాబుదారీగా ఉంటుందన్నారు. అధికారులు అందరూ బాగా కష్టపడి ఎన్నికలను విజయవంతం చేశారు, అదే స్ఫూర్తితో ఈ ప్రజా పాలన కూడా విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచులు, వార్డ్ మెంబెర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరూ అధికారులతో సమన్వయంతో పని చేసి రేవల్లి మండలం కు ప్రత్యేక గుర్తింపు తీసుక రావాలని కోరారు. 8 రోజుల పాటు జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి నడిపేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, ఎస్సై శివకుమార్, పోలీస్ సిబ్బంది, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ ఏఈ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 28, రేవల్లి :

జాతీయ కాంగ్రెస్ పార్టీ నేటికీ 139వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పల్లెల్లో పూరి గుడిసె నుండి ఇందిరమ్మ ఇల్లు వరకు, నాటు వైద్యం నుండి ఆరోగ్యశ్రీ వరకు,చెరువుల నుండి ప్రాజెక్టుల వరకు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేన్నారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకిక, ప్రజాస్వామ్య, న్యాయమైన, సమగ్రమైన భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు, దేశ రక్షణలో తనవంతు బాధ్యతను నిర్వహిస్తూ, 139 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా అభివృద్ధిని, శాంతిని ప్రోత్సహిస్తూ మన్ననలు పొందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ ఆలీ, వెంకట్ స్వామి, సైదులు, కేశంపేట అధ్యక్షుడు నాగిరెడ్డి, సురేష్, నాగశేషి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ను అడ్డుకున్న కార్మికులు

టీ మీడియా, డిసెంబర్ 28, చింతూరు :

అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని 18 రోజు సమ్మె చేస్తున్నా కార్మికులు చింతూరు మండల పర్యటనకు విచ్చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి గారిని ధర్నా శిబిరం వద్ద రోడ్డుపై అడ్డుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల హామీలను అమలు చేయాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ధనలక్ష్మి గారు అంగన్వాడీల సమస్యను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిన అనంతరం అంగన్వాడి నాయకురాలు ముచ్చిక జయమ్మ, మాట్లాడుతూమహిళల పట్ల, అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని 18 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని విధులను బహిష్కరించి రోడ్లపై కొచ్చి ఆందోళన చేయడానికి ప్రభుత్వమే కారణమని పెరుగుతున్న ధరలకు అంగన్వాడీ లకిస్తున్నటువంటి జీతాలకు శ్రమ దోపిడికి గురవుతున్నామని ఆనాడు ప్రతిపక్షనేతగా మీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి గారు నేడు మాట తప్పారని సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని ఆందోళనలో రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా 18వ రోజు సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు వెంకటరమణ, లలిత,కనకదుర్గ, భద్రమ్మ, క్రిష్టమ్మ, రాజకుమారి, దుర్గ, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి

- దరఖాస్తుదారులను గౌరవించి సహకరించండి : ఎమ్మెల్యే జారే
- అట్టహాసంగా ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం

టీ మీడియా, డిసెంబర్ 28, అశ్వరావుపేట :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం నియోజవర్గంలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలు మండలాల్లో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అచ్యుతాపురం గ్రామం లో గురువారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో తెలంగాణలోని బడుగు బలహీన వర్గాలకు ఎక్కడ కూడా న్యాయం జరగలేదని ఏ ఒక్కరికి కూడా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, సన్న చిన్న కారు రైతులకు రైతుబంధు పడలేదని, ఎన్నో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించుకుందని అందులో భాగంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే ప్రజాపాలన అని అన్నారు. ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనది అని ప్రజాపాలన అందిస్తామని మేం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నాంఅని ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించాంఅని ఆ దిశగా అధికారులు ఏర్పాటు చేశారని ప్రజలు ఎవరు ఇబ్బందిపడాల్సిన అవసరం లేదని ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జారే అన్నారు.తాను శుభోదయం,శుభ సాయంత్రం కార్యక్రమాలప్పుడు ప్రజలు వారి సమస్యలు చెప్పుకున్నారని దశలవారీగా అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ కచ్చితంగా సమయపాలన పాటించాలని గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వారి వారి పనులకు వెళ్ళుటకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులు దేనాన్ని దరఖాస్తు నింపే క్రమంలో ప్రజలకు సహకరించాలని వారికి తగిన గౌరవం ఇచ్చే విధంగా సిబ్బందికి సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరాంమూర్తి, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, మరియు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలలో భాగంగా 6 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

టీ మీడియా, డిసెంబర్ 28, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని 1వ వార్డులో గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం లో భాగంగా ఆరు పథకాల కొరకు 1వ వార్డు కౌన్సిలర్ పోగుల మల్లయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.పోగుల మల్లయ్య మాట్లాడుతూ జనవరి 6 వ తేదీ వరకు ప్రజలు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్, అంగన్వాడి టీచర్, ఆర్పి,మెప్మా వార్డు ప్రజలు అందరూ పాల్గొన్న.